రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు

RNI.No.TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

తెలుగు సంచలన దిన పత్రిక

రిపోర్టర్లు కావలెను

పాఠకులకు అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మొదలైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు మండల నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 46 ఎడిటర్ :పెనుగొండ సతీష్ గురువారం 18 సెప్టెంబర్ 2025 పేజీలు 8 వెల 5.00




## దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో
# అతి ప్రధాన ఘట్టం



- నిజాం మెడలు వంచిన సర్దార్ పటేల్
- భారత్ స్వయం సమృద్ధిని సాధిస్తోంది
- ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌కు బుద్ధి చెప్పాం
- తెలంగాణ విమోచన దినోత్సవంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 17 : నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నిజాం పాలనలో రజాకార్లు అనేక దారుణాలు చేశారు. వారి ఆగడాలు తట్టుకోలేక ప్రజలు తిరగబడ్డారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సమర్థత వల్ల హైదరాబాద్ సంస్థానం భారత్‌లో కలిసింది. ఆపరేషన్ పోలో దేశ చరిత్రలో గొప్ప ఘట్టం. పటేల్ ముందు నిజాం తన ఓటమిని ఒప్పుకొన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ధర్మ

2 లో

## ప్రజలే రాసుకున్న
# పోరాట చరిత్ర మనది

- దాని స్ఫూర్తి ఆధారంగానే తెలంగాణ పోరాటం
- సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది
- బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా పాలన
- విద్యారంగంలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నాం
- విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యానికి పెద్దపీట వేస్తున్నాం
- సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్న రైతు సంక్షేమ పథకాలు
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి
- అమరుల స్థూపం వద్ద ఘనంగా నివాళి





(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 17 : ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనది. సాయుధ పోరాటస్ఫూర్తితో నిన్నటి నియంత పాలనను పక్కనపెట్టాం అని అన్నారు. పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావులేదు. స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్‌మోడల్‌గా ఉన్నాం. ఉన్నత చదువుల ద్వారా మన యువత

2 లో





## తెలంగాణ అంటేనే
# త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

- అదే పోరాట స్ఫూర్తితో కాంగ్రెస్ నియంతృత్వంపై పోరు
- తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగరేసిన కెటిఆర్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 17 : తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎదురిద్దాం అన్నారు. మళ్లీ కేసీఆర్ నాయకత్వంలో తిరిగి తెలంగాణను సంక్షేమ బాటలో తీసుకెళ్దామని కేటీఆర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కొందరు విమోచనం అని, మరికొంత మంది విలీనం

2 లో

# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో స్వస్తినారి
## -సశక్తు పరివార అభియాస్ కార్యక్రమం...





పెద్దపల్లి(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో "స్వస్తినారి - సశక్తు పరివార అభియాస్" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పాల్గొని మహిళల ఆరోగ్యం, కుటుంబ సదృఢత, సశక్తీకరణపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ,సమాజం బలంగా నిలవాలంటే మహిళలు ఆరోగ్యంగా, ఆత్మవిశ్వాసంతో ఉండాలని అన్నారు. మహిళలు బలంగా ఉంటే కుటుంబం బలపడుతుందని, అందుకోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని

2 లో



# విద్యావిధానంలో సమూల మార్పులు



- పేదరిక నిర్మూల జరిగేలా ఉండాలి - దేశానికి రోల్‌మోడల్‌గా తీర్చి దిద్దండి - అధికారులకు సిఎం రేవంత్ సూచన

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 17 : విద్యావిధానంలో సమూల మార్పులు, ప్రక్షాలళనకు నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యా విధానంలో మార్పులతో పాటు పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. అంతేగాకుండా తెలంగాణ విద్యావిధానం దేశానికి రోల్ మోడల్ కావాలని అన్నారు. తెలంగాణ

2 లో

# ఎందరో త్యాగాల ఫలితం తెలంగాణ
## - ప్రజాపాలనలో జెండా ఎగురేసిన మంత్రి శ్రీధర్ బాబు





(ఆకాంక్ష న్యూస్)

సూర్యాపేట, సెప్టెంబర్ 17 : సాయుధ పోరాటంలో ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి పాత్ర ఎనలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. అమరులు

2 లో

# ఇవిఎంలపై ఇక అభ్యర్థుల ఫోటోలు
## - వెల్లడించిన కేంద్ర ఎన్నికల సంఘం

(ఆకాంక్ష న్యూస్)




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 : ఈవీఎం మిషిన్‌పై గుర్తులే కాకుండా అభ్యర్థుల ఫోటోలు కూడా ఉం డేలా చర్యలు చేపడతామని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) తెలిపింది. ఓటర్లు కన్ఫ్యూజ్ అవుతూ కొన్ని సార్లు ఒకరికి వేయాల్సిన ఓటు మరొక అభ్యర్థికి వేస్తున్నారనే

2 లో




# తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ
## - తెలంగాణ రాజ్యసాధన పార్టీగా నామకరణం

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 17 : తెలంగాణలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు

2 లో

## గత తొమ్మిదిన్నరేళ్లలో
# చేయని సమ్మె ఇప్పుడే ఎందుకు

- ఆరోగ్యశ్రీని నిలిపి వేయడం తగదు
- పేదలకు వైద్యం ఆపడం సరికాదు
- ప్రైవేట్ ఆస్పత్రులకు మంత్రులు దామోదర, పొన్నం సూచన

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, సెప్టెంబర్ 17 : రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను యథాతథంగా కొనసాగించాలని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్

2 లో

# ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనది

మొదటిపేజీ తరువాయి

సత్తా చాటాలి. భవిష్యత్తులో పాఠశాలల రూపురేఖలు మారబోతున్నాయి. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. త్వరలో రాష్ట్ర విద్యా విధానం తెస్తున్నాం అని అన్నారు. సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎనలేనిది. చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సత్తాచాటారు. డ్వాక్రా ఉత్పత్తుల విక్రయానికి మరిన్ని మహిళా మార్టులు ఏర్పాటు చేస్తాం. రైతుల కోసం తెచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా వారికి మేలు చేస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించాం. సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' వల్ల రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తమైంది. మా ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తెచ్చి సమర్థంగా అమలు చేస్తున్నాం. పేదల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాం. పేదలకు సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే. కృష్ణా, గోదావరి నదీజలాలపై రాజీ పడేది లేదు. దీనిపై న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నాం. 904 టీఎంసీల సాధనకుట్రైబ్యునల్ ఎదుట బలమైన వాదనలు వినిపిస్తాం. కృష్ణా జలాల హక్కుల కోసం పక్కా ప్రణాళికతో ముందుకెళ్తాం. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి చేసి ఫ్లోరైడ్ సమస్య పరిష్కరిస్తాం. ఎవరెన్ని అడ్డంకులు కల్పించినా వెనకడుగు వేసేది లేదన్నారు. (11) హైదరాబాద్ అంటేనే ఒక బ్రాండ్. ఈ నగరాన్ని గేట్‌వే ఆఫ్ వరల్డ్‌గా తీర్చిదిద్దుతాం. 2047 నాటికి మన రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలి. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకొస్తున్నాం. కాలుష్యం లేని నగరంగా మారుస్తున్నాం. మూసీ నది పక్కన జీవించే పేదలకు మంచి జీవన ప్రమాణాలు కల్పిస్తాం. ఈ పరిధిలో ఉన్నవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. పర్యాటకులను ఆకర్షించేలా మూసీ నదిని మారుస్తాం. ఈ ఏడాది డిసెంబర్ 9 లోగా అనేక అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. త్వరలోనే మెట్రో విస్తరణ పనులు ప్రారంభిస్తాం. తెలంగాణ అంటేనే పోరాటాలు, త్యాగాలకు వేదిక. యువత పాలిట శాపంగా మారిన డ్రగ్స్ సమస్యను అరికడతాం. మాదకద్రవ్యాలు, గంజాయి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి. వీటిని అరికట్టడంలో మన పోలీసులు సత్తా చాటారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేస్తున్నాం. డిసెంబర్ 9న రాష్ట్ర ప్రజలకు దీన్ని అందిస్తాం. దేశానికి గొప్ప నగరం నిర్మించాలనే ఉద్దేశంతో 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ తెస్తున్నాం. దీంతో రాష్ట్ర ఆదాయం బాగా పెరుగుతుంది. రీజినల్ రింగ్ రోడ్డు కూడా అభివృద్ధి సూచిక కానుంది. 12 రేడియల్ రోడ్లు వేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రపంచఉద్యమాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిది 1948, సెప్టెంబర్ 17... ఈ పోరాటంలో ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛాపతాకను ఎగుర వేసిన రోజు.. ఈ గడ్డపై రాచరికానికి గోరీ కట్టి... ప్రజా పాలనకు హారతి పట్టిన రోజు సెప్టెంబర్ 17.. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం.. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వేచ్ఛ మన జీవన విధానం.. ఆ స్వేచ్ఛా సాధనకు ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనది.. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి.. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరోమైలు రాయి.. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేళ్లలో మనం చూశాం.. నాటి సాయుధ పోరాట స్ఫూర్తితో నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నాం అని అన్నారు. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం.. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు.. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం.. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం.. తప్పులుంటే దిద్దుకుంటు–న్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం అని సిఎం రేవంత్ వివరించారు. అలాగే అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ– పడాలన్న తపనతో పని చేస్తున్నాం.. ప్రతి పేదవాడి మొఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగ రాస్తున్నాం.. ఏడు దశాబ్ధాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే మా ప్రభుత్వ ప్రథామిక ఎజెండా.. అభివృద్ధిలోనే కాదు... స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్ గా ఉంటు–ంది.. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం.. గొప్ప విజన్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం.. భవిష్యత్ లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి.. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు.. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నామని అన్నారు. విద్యతో పాటు– క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. ఇన్నోవేషన్ కు పెద్దపీట వేస్తున్నాం.. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ–, తెలంగాణ రైజింగ్ 2047 రాష్ట్రాన్ని సగర్వంగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు అమరుల స్థూపం వద్ద నివాళి అర్పించారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

## తెలంగాణ అంటేనే త్యాగాల అడ్డా.. పోరాటాల గడ్డ

అని, ఇంకొంత మంది విద్రోహమని రకరకాలుగా అనవచ్చు గాక, కానీ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారు. ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనందరికి ఆదర్శం. వారందరికి బీఆర్ఎస్ తరపున, కేసీఆర్, ప్రతి గులాబీ సైనికుడి తరపున వారి అమరత్వానికి శిరసు వంచి వినమ్రంగా నివాళులర్పిస్తున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు. సాయుధ పోరాటం నుంచి మొదలుపెడితే తొలి దశ తెలంగాణ ఉద్యమమైనా, ఆ తర్వాత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన మలిదశ పోరాటమైనా, ఇవాల్టికి కూడా ఈ నియంతృత్వ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటమైనా.. వీటన్నింటికి బీజం పడ్డది తెలంగాణ సాయుధ పోరాటంతోనే. ఒక షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల కమలమ్మ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, రావి నారాయణరెడ్డి లాంటి ఎంతో మంది పెద్దలు ఆనాడు పోరాట స్ఫూర్తితో బండెనక బండికట్టి అని అద్భుతమైన కవితలు రాశారు. ఆ పెద్దల స్ఫూర్తితో, మరి భవిష్యత్‌లో కూడా ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్మిస్తూ తెలంగాణలో తిరిగి సంక్షేమ రాజ్యం రావాలని, రైతు రాజ్యం రావాలని, తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే, నియంతృత్వ పోకడలు లేని ప్రజాస్వామ్య వాతావరణం రావాలని ఆశయంతో కేసీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా మా విద్యార్థి తమ్ముళ్లు, చెల్లెళ్లు పోరాడుతున్నారు.

## దేశ చరిత్రలో ఆపరేషన్ పోలో అతి ప్రధాన ఘట్టం

మార్గంలోనే నడుస్తాం. జాతీయ సమగ్రతను దెబ్బతీసే కుట్రలను తిప్పికొట్టాలని అన్నారు. పటేల్ కలలుగన్న దేశాన్ని నిర్మించేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆర్టికల్ 370ని తొలగించి జమ్మూకశ్మీర్‌ను అభివృద్ధి చేస్తున్నాం. మనలో ఎన్ని విభేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాట. దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలమంతా ఏకతాటిపైకి వస్తాం. ఇవాళ భారత్ అంటే సాదాసీదా దేశం కాదు. ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరుకుంటున్నాం అని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైనికులు సత్తా చాటారు. ఉగ్రవాది మసూద్ అజార్ కుటుంబ సభ్యులను హతమార్చాం. పహల్గాంలో మతం పేరు అడిగి మరీ చంపిన వారికి బుద్ధి చెప్పాం. ఆపరేషన్ సిందూర్‌లో భారత శక్తిసామర్థ్యాలు, సైనిక సత్తాను ప్రపంచం చూసింది. ఉగ్రవాదుల స్థావరాల్లోకి వెళ్లి మరీ వారిని హతమార్చాం. ఆపరేషన్ సింధూర్ ముగియలేదు. ఇప్పుడు చిన్న పాజ్ మాత్రమే. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని రాజ్‌నాథ్ అన్నారు. (11)తెలంగాణ విమోచన దినోత్సవంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. పటేల్ కలలు కన్న దేశాన్ని నిర్మించేందుకు భారత్ ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, ఆర్టికల్ 370 తొలగించి జమ్ముకశ్మీర్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలియజేశారు. మనలో ఎన్ని భేదాలున్నా దేశం విషయంలో అందరిదీ ఒకటే మాటని, దేశ రక్షణ, భద్రత విషయంలో ప్రజలంతా ఒక్కతాటికిపైకి వస్తామని పేర్కొన్నారు.

## పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో స్వస్తినారి

మిగతా 2లో...

పేర్కొన్నారు. తరువాత ఆసుపత్రి వసతులను పరిశీలించిన ఎంపీ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి, వాటి పురోగతి గురించి కలెక్టర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు.జిల్లా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉంటానని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్జర్వన్సీ సామాన్లు పంపిణీ చేసిన సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్

పెడన, సెప్టెంబర్ 17 :పురపాలక సంఘంలోని పారిశుధ్య విభాగం నందు పనిచేసే కార్మికులకు నూతనంగా కొనుగోలు చేసిన కన్జర్వన్సీ సామాన్లు ను పంపిణి చేయడం జరిగింది.సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ , మున్సిపల్ కమీషనర్ ఎల్. చంద్ర శేఖర్ రెడ్డి , మేనేజర్ మట్టా రాజా , మున్సిపల్ ఏఈ కాగిత సీతారామాంజనేయులు , మాజీ కౌన్సిలర్ బెజవాడ నాగరాజు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ పి. హరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీకి రాష్ట్రపతి జన్మదిన శుభాకాంక్షలు

మొదటిపేజీ తరువాయి

మోడీ పుట్టినరోజు సందర్భంగా కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోడీ త్యాగం, అంకితభావానికి చిహ్నమని, కోట్లాది మంది దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తారని అమిత్‌షా ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. ప్రధానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీలు బర్త్‌డే విషెస్ తెలిపారు. ఆయన ఆరోగ్యంగా, ఆయుష్షుతో ఉండాలని కోరుకుంటూ.. ఎక్స్‌లో పోస్టు చేశారు. ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజీవ్రాల్ కూడా మోడీకి పుట్టినరోజు శుభాకాంక్షు తెలిపారు.

## ఎందరో త్యాగాల ఫలితం తెలంగాణ

మొదటిపేజీ తరువాయి

చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి సాయుధ పోరాటం పాల్గొన్నారని గుర్తు చేశారు. ప్రజలందరికీ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ ఉద్యమాల చరిత్రలో తెలంగాణ సాయుధ పోరాటం గొప్పదని, తెలంగాణ చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినమని, బానిసత్వ సంకెళ్లను తెంచడానికి అమరులైన వారికి నివాళులర్పి స్తున్నామని, నాటి సాయుధ పోరాట స్ఫూర్తితోనే ఇప్పుడు ప్రజాపాలన సాధించుకున్నామని, కష్టమో, నష్టమో ప్రజలతో పంచుకుంటున్నామన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా సూర్యాపేటలో మంత్రి జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు.పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ప్రపంచ ఉద్యమాల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగిన పోరాటం మనదన్నారు.రైతుల కోసం తీసుకొచ్చే పథకాలు సరికొత్త ఒరవడిని సృష్టిస్తున్నాయని, ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులకు మేలు చేస్తున్నామని, ఆర్థిక ఇబ్బందులున్నా రైతుల సంక్షేమం విషయం రాజీ పడడంలేదని స్పష్టం చేశారు. సాగు మోటార్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహించి వేగంగా ఫలితాలు వెల్లడించామని, సివిల్స్ పరీక్షలు రాసేవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ధరణి అవకతవకలను భూభారతితో తో ఆధునీకరించామని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక భూభారతి చట్టం తీసుకొచ్చి సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు. తమ పాలనలో తావులేదని, స్వేచ్ఛ, సమాన అవకాశాలు, సామాజిక న్యాయంలో రోల్ మోడల్‌గా ఉన్నామని తెలియజేశారు.పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయం త్వరలో ముగిసిపోతుందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దీనిపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని అన్నారు. సూర్యాపేటలో జరిగిన ప్రజా పాలన వేడుకల్లో ఆయన మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయం స్పీకర్ పరిధిలో ఉందన్నారు.

## ఇవిఎంలపై ఇక అభ్యర్థుల ఫోటోలు

మొదటిపేజీ తరువాయి

ఆరోపణలు ఉన్నాయి. ఇకనుంచి ఆ కన్ఫ్యూజన్‌కు తావు లేకుండా మరింత క్లారిటీగా ఈవీఎం మిషన్లను తయారు చేస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఓటర్ ఫ్రెండ్లీగా ఉండేలా ఈవీఎంలను తయారు చేస్తున్నట్లు ఈసీ బుధవారం ప్రకటించింది. బ్యాలెట్ పేపర్ మరింత పెద్దదిగా ప్రింట్ చేయడంతో పాటు అభ్యర్థుల కలర్ ఫోటోను కూడా ముద్రించనున్నట్లు పేర్కొంది. ఈ మార్పులను బీహార్ ఎన్నికల నుంచి ప్రారంభి స్తున్నట్లు చెప్పింది. ఎన్నికల నియమావళి, 1961లోని రూల్ 49ఇ నింబంధనలను మారుస్తూ.. అభ్యర్థుల ఫోటోలను పెద్దసైజులో.. కలర్‌లో ప్రింట్ చేయనున్నట్లు ప్రకటించింది.ఇంతకు మందు లేయౌట్ బ్లాక్ అండ్ వైట్ లో ఉండేది. ఫోటోలు చిన్నవిగా అస్పష్టంగా ఉండేవి. ఇప్పుడు ఓటర్లకు ఎలంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొంది. అదే విధంగా సీరియల్ నెంబర్ కూడా చాలా స్పష్టంగా ఇవ్వనున్నట్లు పేర్కొంది. గతంలో ఉన్న నిబంధనల ప్రకారం.. ఈవీఎం బ్యాలెట్ పేపర్లపై కేవలం క్యాండిడేట్స్ డీటైల్స్ ఉంటే సరిపోయేవి. అంటే అభ్యర్థి పేరు, పార్టీ గుర్తు, సీరియల్ నెంబర్, చిన్న ఫోటో (బ్లాక్ అండ్ వైట్‌లో) ఉండేది. మార్చిన నిబంధనల ప్రకారం.. బ్యాలట్ కు సంబంధించి డిజైన్, లేయౌట్ పూర్తిగా ఓటర్ ఫ్రెండ్లీగా తయారు చేస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ బూత్ లలో ఎలాంటి కన్ఫ్యూజన్ లేకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఇప్పటికే గత ఆరు నెలల్లో ఎన్నికలకు సంబంధించి 28 మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పిన ఈసీ.. ఎన్నికల సరళిని సులభతరం చేసేందుకు నిబంధనలు మార్చుతున్నట్లు పేర్కొంది. అభ్యర్థుల పేర్లతో పాటు నోటా కూడా ఒకే ఫాంట్ లో.. లార్జ్ సైజ్ లో ప్రింట్ అవుతుందని తెలిపింది.

## విద్యావిధానంలో సమూల మార్పులు

మొదటిపేజీ తరువాయి

నూతన విద్యా విధానంపై సిఎం సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గం అని అంతర్జాతీయ స్థాయికి మన విద్యా విధానం సరితూగట్లేదని తెలియజేశారు. ఏటా లక్షా 10 వేల మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు వస్తున్నారని, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లతో 15 శాతం మందికే ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. విద్యాశాఖ కు రూ. 21 వేల కోట్లు కేటాయిస్తే.. 98 శాతం జీతాలకే పోతోందని, విద్యా విధానంలో మార్పులు తీసుకురావడమే తన ధ్యేయం అని పేర్కొన్నారు. 73 లక్షల మంది యువతకు మంచి భవిష్యత్తు ఇవ్వాలన్నదే తన లక్ష్యం అని దేశ విద్యా విధానాన్ని మార్చేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని అధికారులకు సూచించారు. పాఠశాల విద్యలో లోపాలున్నాయని, విద్యా అంశంలో రాజకీయ ఇబ్బందులు ఎదుర్కోవడానికి సిద్ధం అని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. సమీక్షలో కె. కేశవరావు, ఆకునూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

## గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడే ఎందుకు

మొదటిపేజీ తరువాయి

అసోసియేషన్‌ను తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కోరారు. గత తొమ్మిదిన్నరేళ్లలో చేయని సమ్మె ఇప్పుడు ఎందుకు చేయాల్సి వస్తోందని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో నెలకు రూ.50కోట్లు కూడా రిలీజ్ అవ్వలేదు. మేం రూ.100 కోట్లు ఇచ్చేందుకు అంగీకారం తెలిపాం. ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో లేకపోవడంతో మేంప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నాం. ప్రజలకు ఆరోగ్య సేవలో ఎలాంటి అంతరాయం కలగదని దామోదర రాజనర్సింహ తెలిపారు. ఆరోగ్య శ్రీ సేవలు పునరుద్ధరించాలని ప్రైవేటు హాస్పిటల్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

మొదటిపేజీ తరువాయి

నవీన్ కుమార్ కొత్త రాజకీయ పార్టీని పెట్టారు. తన పార్టీకి తెలంగాణ రాజ్యసాధన పార్టీగా నామ కరణం చేశారు. ఈ మేరకు బంజారాహిల్స్‌లోని తాజ్ కృష్ణా హోటల్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కొత్త రాజకీయ పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించారు. తీన్మార్ మల్లన్న పార్టీ జెండాను రెండు రంగులతో ప్రత్యేకంగా రూపొందించారు.



# సూర్యుడి చుట్టూ తిరిగే ఓ బుల్లి చంద్రుడిని గుర్తించిన శాస్త్రవేత్తలు

ఆకాంక్ష డేస్క్ : సాధారణంగా చంద్రుడు భూమి చుట్టూ తిరుగుతాడు. కానీ సూర్యుడి చుట్టూ తిరిగే ఓ బుల్లి చంద్రుడిని శాస్త్రవేత్తలు ఇటీవల గుర్తించారు. ఈ చిన్ని చందమామ సూర్యుడి చుట్టూ తిరుగుతున్నా భూమికి దగ్గరగా ఉందని తెలిపారు. నిజానికి ఆ చందమామ ఒక గ్రహశకలం. దానికి '2025 పీఎన్7' అని పేరు పెట్టారు. భూమి మాదిరిగానే ఈ అంతరిక్ష శిలకు కూడా సూర్యుడిని చుట్టి రావడానికి ఒక ఏడాది సమయం పడుతోందని సైంటిస్టులు చెప్పారు. ఇలాంటి అంతరిక్ష శిలలను క్వాసీ మూన్స్‌గా పిలుస్తారు. అరుదుగా భూమి చుట్టూ తిరిగే తాత్కాలిక మినీ మూన్‌లకు ఇవి భిన్నంగా ఉంటాయి. '2024 పీటీ5' అనే మినీ మూన్ ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. '2024 పీటీ5' గత ఏడాది రెండు నెలలపాటు మాత్రమే భూమి చుట్టూ తిరిగింది. గతంలో చందమామ నుంచి విడిపోయిన ఒక తునకగా దాన్ని భావిస్తున్నారు. భూమికి సమీపంలో క్వాసీ చందమామలు అనేకం ఉన్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. '2025 పీఎన్7'ను గత నెల 29న హవాయ్‌లోని పాన్-స్టార్స్ అబ్జర్వేటరీ గుర్తించింది. ఇది భూమి సమీప కక్ష్యలో దశాబ్దాలుగా తిరుగుతోందని పాత డేటాను పరిశీలించినప్పుడు వెల్లడైంది. ఇది చిన్నగా, మసకమసకగా ఉండటంవల్ల ఇన్నేళ్లపాటు ఖగోళ శాస్త్రవేత్తల కంటపడి ఉండపోవచ్చని భావిస్తున్నారు. భూమికి దగ్గరగా వచ్చినప్పుడు దానికి, భూమికి మధ్య దూరం 3 లక్షల కిలోమీటర్లు ఉంటుందని, అది మరో 60 ఏళ్లపాటు పుడమికి సమీపంలో ఉంటుందని పరిశోధకులు తెలిపారు.




# అర్జీ-1 ఏరియాలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

గోదావరిఖని (ఆకాంక్ష) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం %-% 2025" వేడుకలు అర్జీ.1 ఏరియా జీఎం కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆర్.జి.1 ఏరియా జీఎం శ్రీ డి.లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా జీఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ %-% దేశానికి స్వాతంత్ర్యం వచ్చినది 1947 ఆగస్టు 15నైనా, హైదరాబాద్ సంస్థానం నిజాం ఆధీనంనుంచి తెలంగాణ ప్రజలు 1948 సెప్టెంబర్ 17న విముక్తి పొందారని, ఆ రోజు తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని గుర్తు చేశారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన సాయుధ పోరాటం ఎన్నో త్యాగాలతో నిండి ఉందని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించటం కూడా ఆ త్యాగాలకు నిదర్శనమని, బంగారు తెలంగాణ సాధన ద్వారానే పూర్వీకుల త్యాగాలకు సార్థకత చేకూరుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఏఐ ప్రతినిధి క్రాంతి కుమార్, ఎఐటియుసి ప్రతినిధి రాజు, ఎజియం ఐఇడి ఆంజనేయులు, క్వాలిటీ అధికారి బ్రహ్మాజీ, సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి, డిజీయం సర్వే జి.ఎల్.రాజు, పర్చేస్ అధికారి బీమా, ఆడిట్ అధికారి మోహన్ రావు, డివైపియం వేణు, సీనియర్ పిఒ హనుమంత రావు, శ్రావణ్ కుమార్, మల్లిఖార్జున్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. జీఎం కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

# మరింత ఉధృతంగా ఆర్యవైశ్య కార్పోరేషన్ సేవలు...33 జిల్లాలకు ఇంచార్జీలు

### - జిల్లాలవారీ నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానం
### - ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత



యాదగిరిగుట్ట(ఆకాంక్ష) : కార్పొరేషన్ ద్వారా మరింత ఉధృతంగా జిల్లాలలోని నిరుపేద ఆర్యవైశ్యులకు సేవలు అందించాలని ఉద్దేశంతో... రాష్ట్రంలోని 33 జిల్లాలకు ఇన్చార్జీలను నియమించాలన్న నిర్ణయం తీసుకున్నట్లు ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత తెలిపారు. కార్పొరేషన్ కు అందుబాటుతో పాటు, కాంగ్రెస్ కు విధేయులుగా ఉండి, ప్రభుత్వపరంగా ఆర్యవైశ్యులకు సేవలు అందించే అంకిత భావం గల వారి నుంచి నియామకాల కోసం హైదరాబాదులోని తమ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు  ఈ మేరకు ఆమె వీడియో క్లిప్ ఒకటి ఆర్యవైశ్య సంఘం యాదగిరిగుట్ట వాట్సాప్ గ్రూప్ లో చక్కర్లు కొడుతోంది. అయితే ఇది కార్పొరేషన్ డైరెక్టర్లుగా భావించుకోరాదని... కేవలం నిరుపేద ఆర్యవైశ్యులకు అంకితభావంతో సేవ చేసే వారిగా మాత్రమే (  ఇన్చార్జీలుగా ) భావించాలని ఆమె కోరారు. ప్రతి జిల్లాలో నేరుగా తాను ఆర్యవైశ్యుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం సాధ్యపడదని భావించి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు కల్వ సుజాత వివరించారు. కార్పొరేషన్ ఏర్పాటు అయిన తర్వాత ఆమె తొలి చైర్ పర్సన్ గా నియమితులయ్యారు. ప్రభుత్వం తొలి బడ్జెట్లో కార్పొరేషన్ కు 25 కోట్ల రూపాయలు కేటాయించిన విషయం విదితమే. నేరుగా బడ్జెట్ నిధులతో పాటు ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ సంక్షేమ పథకాల కార్యక్రమాలు కూడా అమలు జేయాల్సి ఉంటుంది. ఆర్యవైశ్యులు అగ్రవర్ణ జాబితాలో ఉన్నారు. పేరుకే అగ్రవర్ణం. దాదాపు 90 శాతం మంది ఆర్యవైశ్యులు పేద, మధ్యతరగతి కి చెందినవారు మాత్రమే ఉన్నారు. ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా ఆర్యవైశ్యులకు సంపూర్ణ న్యాయం జరుగుతుందని ఆనాడు భావించారు. తమకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఉండాలని ఆనాడు రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్య సంఘాల నుండి విజ్ఞప్తులు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. దీంతో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. 34 కార్పొరేషన్ల చైర్పర్సన్ లను నియమించిన సందర్భంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ కు తొలి చైర్పర్సన్ గా కాల్వ సుజాత నియమితులైన విషయం తెలిసిందే .

# 'ఖాళీ బిందెలతో గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన...



రాయికల్(ఆకాంక్ష) : రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో త్రాగునీటి సమస్య తారాస్థాయికి చేరింది. గత పదిహేను రోజులుగా గ్రామంలో నల్లా నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి నిరసనగా గ్రామ మహిళలు బుధవారం పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ఖాళీ బిందెలతో గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట రోడ్డుపై బైఠాయించి సమస్య పరిష్కారం కోరుతూ నినాదాలు చేశారు. ఆందోళనలో పాల్గొన్న మహిళలు మాట్లాడుతూ"నీరు లేక చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. రోజువారీ అవసరాల కోసం వ్యవసాయ బావులు, వాడుకలో లేని చేతబావులపై ఆధారపడుతున్నాం. ఆ నీరు శుభ్రం కాకపోవడంతో గ్రామంలో జ్వరాలు, వ్యాధులు వ్యాపిస్తున్నాయి. పలుమార్లు అధికారులకు, స్థానిక నాయకులకు వినతులు చేసినా ఎలాంటి స్పందన రాలేదు. ఇక త్రాగునీటి సరఫరా వెంటనే పునరుద్ధరించకపోతే రహదారిపై గంటల తరబడి బైఠాయించి నిరసన కొనసాగిస్తాం" అని హెచ్చరించారు. వీరంతా రహదారిపై బిందెలను వరుసగా పెట్టి నినాదాలు చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గ్రామంలో రాకపోకలు అడ్డంకులకు గురయ్యాయి. చివరికి విషయం తెలుసుకున్న సంబంధిత అధికారులు గ్రామానికి చేరుకుని మహిళలతో చర్చించారు. త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, సరఫరాను పునరుద్ధరించే వరకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీరు అందజేస్తామని హామీ ఇచ్చారు. అధికారుల భరోసాతో మహిళలు తమ ఆందోళనను విరమించారు. అయితే గ్రామస్థులు మాత్రం "ఇలాంటి సమస్యలు తరచుగా ఎదురవుతున్నాయి. తాత్కాలిక చర్యలకే పరిమితం కాకుండా శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ముందుకు రావాలి" అని డిమాండ్ చేస్తున్నారు.

# పెద్దపల్లి జిల్లా మంథనిలో ప్రజాపాలన దినోత్సవం వేడుకలు

మంథని(ఆకాంక్ష) : ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంథని పట్టణంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని కాకా వెంకటస్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రజాసేవకుల త్యాగాలను స్మరించుకోవడం సమాజానికి ప్రేరణగా నిలుస్తుందని ఎంపీ పేర్కొన్నారు. తరువాత ఎంపీ వంశీకృష్ణ ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళలో జరిగిన ప్రమాదంలో గాయపడ్డ మంథని సివిఆర్ టివి రిపోర్టర్ మీరాల సాగర్ ని పరామర్శించారు. బాధితుడిని ఆత్మస్థైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని ప్రోత్సహించారు. తన అండ, ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, మీడియా ప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ స్వర్ణోత్సవ కమిటీకి ప్రాజెక్ట్ కన్వీనర్ పురం వెంకటేశం గుప్తా.

హైదరాబాద్(ఆకాంక్ష) : గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ స్వర్ణోత్సవ కమిటీ తరపున, 2025-2026 సంవత్సరానికి లక్ష గాంధీ విగ్రహాల తయారీ, ప్రదర్శన మరియు పంపిణీ మరియు వివిధ సంస్థలతో నిధుల సేకరణకు మద్దతు తీసుకోవడం కోసం ప్రాజెక్ట్ కన్వీనర్  గా నల్ల కుంటకు చెందిన పురం వెంకటేశం గుప్తాను నియమించారు. ఈ మేరకు గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ ఛైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణోత్సవ వేడుకల విజయంలో కీలక పాత్ర పోశించాలని, విధులను మరియు బాధ్యతలను గాంధీ విలువలకు నిజాయితీ అంకితభావం మరియు నిబద్ధతతో నిర్వర్తిస్తారన్న ఆశా బావాన్ని వ్యక్తం చేసారు.




# ఎరువుల వినియోగంలో రైతులు జాగ్రత్తలు పాటించాలి

### - వ్యవసాయ అధికారి అలివేణి

పెద్దపల్లి(ఆకాంక్ష) : రైతులు ఎరువుల వినియోగంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కాంతాలా అలివేణి సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో వరి పంటలకు మోతాదుకు మించి యూరియా ఎరువు వాడితే తెగుళ్లు అధికమై పంట నష్టపోవచ్చని హెచ్చరించారు. రసాయనిక ఎరువులపై అధికంగా ఆధారపడకుండా సహజసిద్ధమైన సేంద్రియ ఎరువులు, పంట అవశేషాలు, జైవ ఎరువులను వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ఇలా చేయడం వలన భూమి సారవంతత పెరిగి, పంట దిగుబడి మెరుగుపడటమే కాకుండా ఉత్పత్తి ఖర్చులు కూడా తగ్గుతాయని వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో విత్తనాల ఎంపిక, ఎరువుల మోతాదు, నీటి పారుదల విషయంలో రైతులు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని అలివేణి సూచించారు. పంటల వృద్ధి దశల వారీగా అవసరమైన మోతాదులోనే ఎరువులు వాడాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక మోతాదులో వినియోగించరాదని స్పష్టంచేశారు. రైతులు ప్రభుత్వ వ్యవసాయ శాఖ మార్గదర్శకాలను అనుసరిస్తే మాత్రమే మంచి దిగుబడులు సాధించవచ్చని, అలాగే భూమి ఉరుకులు కూడా కాపాడుకోవచ్చని ఆమె తెలిపారు.



# జగిత్యాల జిల్లా వెంగళాయిపేట ఉపాధ్యాయురాలు సరిత ప్రతిభతో రాష్ట్రస్థాయికి ఎంపిక

జగిత్యాల(ఆకాంక్ష) : జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం వెంగళాయిపేట ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ బోధిస్తున్న ఉపాధ్యాయురాలు సరిత విశేష ప్రతిభ కనబరిచారు. జగిత్యాల జిల్లా స్థాయి టీఎల్ఎం మేళాలో తన సృజనాత్మక ప్రతిభను చాటుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. జిల్లా కేంద్రంలో జరిగిన టీఎల్ఎం మేళాలో సరిత ప్రదర్శనకు విశేష ప్రశంసలు లభించాయి. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము చేతుల మీదుగా ఆమె బహుమతి అందుకున్నారు. రాష్ట్రస్థాయికి ఎంపిక అయిన విషయాన్ని మండల విద్యాధికారి సులోచన ప్రకటించారు. ఈ సందర్భంగా సరితకు ఘన సన్మానం నిర్వహించారు.

# రాజన్న సిరిసిల్లలో రైతుల యూరియా గోస

## - ఒక్క బస్తా కోసం ఉదయం ఐదు గంటల నుంచే క్యూలైన్‌లు



సిరిసిల్ల (ఆకాంక్ష) : రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతుల యూరియా సమస్యలు మితిమీరుతున్నాయి. ఉదయాన్నే సింగిల్ విండో గోదాములు, రైతు వేదికలు, ఫర్టిలైజర్ దుకాణాల ఎదుట బారులు తీరుతుండగా, ఒక్క బస్తా యూరియా కోసం గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి అలసిపోతున్నారు. తంగళ్ళపల్లి మండలంలోని బద్దెనపల్లిలో మహిళల గ్రూప్ ద్వారా వచ్చిన 450 బస్తాలను బుధవారం రైతు వేదికకు తీసుకువచ్చారు.అయితే, అక్కడ ఇప్పటికే వందలాది మంది రైతులు క్యూలైన్‌లలో నిలబడి ఉండటం వల్ల గందరగోళం నెలకొంది. ఉదయం ఐదు గంటల నుంచే రైతులు క్యూ లో నిలబడి పాస్‌బుక్‌లు, ఆధార్ జిరాక్స్ పత్రాలను వరుసలో ఉంచారు. వ్యవసాయ అధికారులు ఒక్క రైతుకు ఒక్క బస్తా మాత్రమే టోకెన్ ఇవ్వడంతో, దాదాపు 200 మందికి పైగా రైతులు నిరాశతో తిరిగి వెళ్లాల్సి వచ్చింది. టోకెన్ పొందిన వారు మాత్రం మహిళ కమ్యూనిటీ భవనం వద్ద మళ్లీ క్యూలో నిలబడి, పోలీసు పహారాలో బస్తాలను అందుకున్నారు.రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ %-% "పది ఎకరాల పొలానికి ఒక యూరియా బస్తా ఏం సరిపోతుంది? పంటలు పొట్టకొస్తున్నాయి. ఇలా ఎన్నడూ యూరియా కోసం గోస పడలేదు" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు సరిపడా యూరియా అందించడంలో విఫలమవడంతో, రైతుల సమస్యలు మరింతగా పెరుగుతున్నాయని వారు మండిపడ్డారు. 450 బస్తాలకే వందలాది మంది రైతులు రావడం, చాలామంది నిరాశగా తిరిగి వెళ్లిపోవడం, ఒక్క యూరియా బస్తా కోసం ఉదయం నుంచి రాత్రివరకూ క్యూలైన్‌లో నిలబడాల్సిన దుస్థితి ఏర్పడటంతో, రైతుల గోస పెరిగిపోతోంది.

# సైనిక దుస్తుల్లో ముసుగులు ధరించి బ్యాంక్ దోపిడి

## - ఎస్ బీఐ బ్రాంచ్‌లో దొంగల బీభత్సం




బెంగళూరు(ఆకాంక్ష) : కర్ణాటక రాష్ట్రంలోని విజయపుర జిల్లా చడచన్ పట్టణంలో నిన్న మధ్యాహ్నం పట్టపగలే దొంగల ముఠా బీభత్సం సృష్టించింది. సైనిక దుస్తులు ధరించి, ముఖాలకు ముసుగులు కట్టుకున్న ఐదుగురు నుండి ఆరుగురు వ్యక్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లోకి చొరబడి ఆభరణాలు, నగదు దోచుకుపోయారు. మధ్యాహ్నం సమయంలో దినచర్యలు కొనసాగుతుండగానే దేశీయ తుపాకులు, పదునైన కత్తులు పట్టుకున్న ముఠా సభ్యులు బ్యాంకులోకి ప్రవేశించారు. మొదట బ్యాంక్ మేనేజర్, క్యాషియర్ సహా సిబ్బందిని ఒక గదిలోకి తోసి బంధించారు. అనంతరం బంగారు ఆభరణాలు, కొంత మొత్తంలో నగదు స్వాధీనం చేసుకొని అత్యంత వేగంగా అక్కడి నుంచి తప్పించుకున్నారు. దొంగలు వెళ్లిపోయిన తర్వాత భయంతో వణికిన బ్యాంక్ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించగా, చడచన్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిసర ప్రాంతాల్లో కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించారు. ఎంత మొత్తం నగదు, బంగారం దోచుకుపోయారన్న వివరాలు ఇంకా ఖరారు కాలేదు. అయితే ప్రాథమిక అంచనాల ప్రకారం మోతాదైన మొత్తం ఆస్తులు దోచుకుపోయినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో చడచన్ పట్టణంలో కలకలం రేగింది. పట్టణ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. సైనిక దుస్తుల్లో వచ్చిన దొంగలు, పద్ధతి ప్రకారంగా దోపిడీ జరపడం వెనుక పెద్ద క్రిమినల్ ప్లాన్ ఉందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కేసును దర్యాప్తు కోసం ప్రత్యేక బృందం నియమించగా, సమీపంలోని సీసీటీవీ ఫుటేజీలను సేకరించి నిందితుల గుర్తింపు పనులు చేపట్టారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ స్వయంగా సమీక్ష నిర్వహిస్తూ త్వరలోనే నిందితులను పట్టుకొని చట్టం ముందు నిలిపేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మంథని పట్టణంలో కాంగ్రెస్ నేతల చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ



మంథని(ఆకాంక్ష) : ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంథని పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె వద్ద ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. జెండా ఆవిష్కరణ అనంతరం మంథని కాంగ్రెస్ మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్ ప్రసంగిస్తూ, నిజాం పాలన కాలంలో తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను స్మరించుకున్నారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా నిజాం తెలంగాణను ప్రత్యేక దేశంగా ప్రకటించుకొని నిరంకుశ పాలన కొనసాగించాడని ఆయన గుర్తు చేశారు. ఆ సమయంలో రజాకార్లు ప్రజలపై దోపిడీలు, పన్నులు, వెట్టిచాకిరి, దాడులు, అఘాయిత్యాలు కొనసాగించారని తెలిపారు. అయిలి ప్రసాద్ మాట్లాడుతూ, "నిజాం పాలనకు ముగింపు పలకడానికి చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, రావి నారాయణరెడ్డి, మల్లు స్వరాజ్యం వంటి మహనీయులు ప్రాణాలను పణంగా పెట్టి రైతాంగ పోరాటం చేశారు. వారి త్యాగాల ఫలితమే ఈ ప్రాంతం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొంది ప్రజాస్వామ్యం వైపు అడుగులు వేసింది" అని అన్నారు. మహనీయుల త్యాగాలకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ప్రచార కమిటీ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యులు శశిభూషణ్ కాచే, ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముసుకుల సురేందర్ రెడ్డి, మంథని పట్టణ అధ్యక్షులు పోలు శివ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, డైరెక్టర్ రావికంటి సతీష్, అంకుస్, బీసీ సెల్ మండల అధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పర్షవేణ మోహన్ యాదవ్, సీనియర్ నాయకులు అజీమ్ ఖాన్, గోట్కారి కిషన్ జీ, అర్థం సదానందం, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమాదేవి, మాజీ ఎంపీపీ కొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులు ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలనే పిలుపునిచ్చారు.

# రామగుండం కమీషనరేట్ లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

## - కమిషనరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన సీపీ





గోదావరిఖని (ఆకాంక్ష) : ప్రజాపాలన దినోత్సవ వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అధికారులు , సిబ్బందితో జాతీయ గీతాన్ని, రాష్ట్ర గీతం జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు. దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత తెలంగాణ కోసం పోరాడి సెప్టెంబర్ 17న ప్రజాపాలనలోకి వచ్చిన రోజు అని కావున తెలంగాణ ప్రజలకు ఎంతో ముఖ్యమైన రోజు అన్నారు. ప్రజలపై జరిపే హింస పెరిగిపోవడం తో నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, కొమురం బీమ్ వంటి ఎంతోమంది పోరాటయోధులు పోరాటాలు సాగించరని వీటన్నిటి దృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రధాని నెహ్రూ, ఉపప్రదాని హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ల చోరువతో జనరల్ చౌదరి అధ్వర్యంలో సైనిక చర్య జరిపి నిజాం ప్రాంతాన్ని భారత్ లో కలపడం జరిగిందని, ఇందులో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. ఈకార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్ , ఆర్ఐ వామన మూర్తి, శ్రీనివాస్, మల్లేశం , గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని టూ టౌన్ సిఐ ప్రసాద్ రావు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు ఎస్ఐ లు ఆర్ఎస్ఐ సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభం



పెద్దపల్లి(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో వైద్య సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, టి.వి.వి.పి ఆసుపత్రుల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ హెపటైటిస్ బి ప్రధానంగా రక్తం, శరీర ద్రవాల ద్వారా వ్యాప్తి చెందుతుందని, ఈ వ్యాధి సోకిన రోగులకు సేవలు అందించే సమయంలో వైద్య సిబ్బంది ముప్పు ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వైద్య సిబ్బందిని రక్షించడానికి నిరోధక టీకా కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. జీరో డోస్ తర్వాత ఒక నెలకు మరో డోస్, ఆరు నెలల తర్వాత రెండవ డోస్ తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి. కిరణ్, ఆర్.ఎం.ఓ. డాక్టర్ విజయ్, నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీమతి జమునతో పాటు నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్ట మధుకు ఏదయినా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలి

## - మంథని బీఆర్ఎస్ నాయకుల ఆందోళన



మంథని, సెప్టెంబర్ 17 :మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు నివాసంపై ఇటీవల జరిగిన ముట్టడిని తీవ్రంగా ఖండిస్తూ మంథని బీఆర్ఎస్ నాయకులు బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు నినాదాలతో మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ పుట్ట మధు ప్రాణ భద్రతపై ముప్పు నెలకొన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనకు ఏవైనా అనర్థాలు సంభవించిన పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా మంత్రి శ్రీధర్‌బాబు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ భేదాభిప్రాయాలు సహజమని, కానీ ప్రతిపక్ష నాయకులపై దాడులు, ముట్టడులు అంగీకారయోగ్యం కాదని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, పట్టణ, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఆందోళన కారణంగా కొంతసేపు అంబేద్కర్ చౌరస్తా పరిసరాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు జాగ్రత్తలు తీసుకుంటూ పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. మొత్తం ఘటనపై బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మంథని ప్రజలు పుట్ట మధుకు పూర్తి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

# పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌పై ఎంపీ వంశీకృష్ణ ఆగ్రహం

**- ఎంపీ హోదాలో అడిగినా సమాధానం రాకపోతే ప్రజల పరిస్థితి ఏమిటి? ప్రశ్నించిన వంశీకృష్ణ**

**- రామగుండం ఈఎస్ఐ హాస్పిటల్, ఎయిర్‌పోర్ట్ వివరాలు ఇవ్వని కలెక్టర్ వైఖరిపై మండిపాటు**






గోదావరిఖని (ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లాలో అధికారుల నిర్లక్ష్య ధోరణిపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వైఖరిపై మండిపడుతూ, "ఒక ఎంపీ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోతే సామాన్య ప్రజలకు ఏం సమాధానం చెబుతారు?" అంటూ నిలదీశారు. రామగుండం ఈఎస్ఐ హాస్పిటల్, ఎయిర్‌పోర్ట్ వివరాలు కోరగా, కలెక్టర్ "నా దగ్గర లేవు" అంటూ నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చిన తీరు ఎంపీ ఆగ్రహానికి కారణమైంది. బుధవారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఎంపీ వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ప్రధాన మంత్రి మాతృ వందన పథకం కింద మహిళలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. "మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బాగుంటుంది. కుటుంబం బాగుంటే సమాజం బాగుంటుంది. అందుకే కేంద్రం మహిళల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టింది. వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆసుపత్రి సిబ్బంది, రోగులు ఎంపీకి సమస్యలను తెలియజేశారు. ముఖ్యంగా అంబులెన్స్ కొరతపై ఆసుపత్రి సిబ్బంది ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎంపీ వంశీకృష్ణ, "ప్రజల ప్రాణాలకు సంబంధిత అంశం. దీనిని తక్షణమే పరిష్కరిస్తాను. నా లాడ్స్ నిధుల ద్వారా అంబులెన్స్ ఏర్పాటు చేస్తాను. ఆసుపత్రి సేవల్లో ఎక్కడా లోపాలు ఉండకూడదు" అని హామీ ఇచ్చారు. తర్వాత ఎంపీ వంశీకృష్ణ కొత్తగా నిర్మాణంలో ఉన్న జిల్లా ప్రధాన ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. "ప్రజలకు త్వరగా కొత్త భవనం అందుబాటులోకి రాకపోతే ఇబ్బందులు పెరుగుతాయి. కాబట్టి పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయండి" అని స్పష్టం చేశారు. ఇంతవరకు సాధారణంగా కొనసాగిన సమావేశం, సమీక్షలో కలెక్టర్ వైఖరి ఎంపీ ఆగ్రహానికి కారణమైంది. ఎంపీ వంశీకృష్ణ నేరుగా కలెక్టర్‌ను నిలదీశారు. "ప్రజా సమస్యలపై నేను మెసేజ్‌లు చేస్తే రిప్లై ఇవ్వకపోవడం ఏంటి? నేను అడిగిన రామగుండం ఎయిర్‌పోర్ట్, ఈఎస్ఐ ఆసుపత్రి వివరాలు ఎందుకు ఇవ్వలేదు? ఎంపీ హోదాలో అడిగినా సమాధానం రాకపోతే సామాన్య ప్రజలు ఏం చేయాలి?" అని గట్టిగా ప్రశ్నించారు. ఎంపీ వంశీకృష్ణ తన ఆగ్రహ స్వరాన్ని పెంచుతూ, "ప్రజల ద్వారా ఎన్నికైన నేను ప్రజల సమస్యలు పరిష్కరించడమే నా ధ్యేయం. ఒక కలెక్టర్ ప్రజా ప్రతినిధి అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యానికి అవమానం. ఇది రిక్వెస్ట్ కాదు, కలెక్టర్‌గా మీ బాధ్యత. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలి. ఎవరైనా ఎంపీ చెప్పిన పనులు చేయొద్దని నిబంధనలు పెట్టారా?" అని నిలదీశారు. ఎంపీ చేసిన ప్రశ్నలకు కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక్క మాట కూడా చెప్పలేక సైలెంట్‌గా నిలిచిపోయారు. అక్కడి వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఎంపీ మాటలతో విస్మయానికి గురైన అధికారులు, సిబ్బంది మౌనంగా ఉండిపోయారు. చివరికి కలెక్టర్ సమాధానం చెప్పకుండానే అక్కడి నుండి వెనుదిరిగారు. ఈ ఘటనతో జిల్లా రాజకీయ వర్గాల్లో, అధికార వర్గాల్లో చర్చలు మొదలయ్యాయి. ఎంపీ వంశీకృష్ణ ధైర్యంగా కలెక్టర్‌ను ప్రశ్నించడం, ప్రజల తరపున నిలబడి అధికారులను నిలదీయడం ప్రత్యేకంగా నిలిచింది. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేసే అధికారులపై ఇకపై ఇలాంటి ఆగ్రహం వ్యక్తం చేయాల్సిన అవసరం ఉందని స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ వంశీకృష్ణ వ్యాఖ్యలు ఇప్పుడు జిల్లా అంతటా హాట్ టాపిక్‌గా మారాయి. "ప్రజా సమస్యలపై స్పందించని కలెక్టర్లకు ఇది గట్టి హెచ్చరిక" అని పలువురు పేర్కొంటున్నారు. మరోవైపు కలెక్టర్ మౌనం కూడా అనేక సందేహాలకు తావిస్తోంది. ప్రజా ప్రతినిధుల ఆదేశాలకు, ప్రజల అవసరాలకు అధికారులు ప్రాధాన్యం ఇవ్వకపోతే ఇకపై ఇదే విధంగా నిలదీయాల్సిందేనని ఎంపీ వంశీకృష్ణ స్పష్టం చేయడం గమనార్హం.

# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్తాం

**- ఘనంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**- అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించిన ఉద్యమకారులు**




ఓదెల(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మరియు తెలంగాణ విలీన దినోత్సవన్ని పురస్కరించుకొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించిన అనంతరం సీట్లు పంపిణీ చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17న తెలంగాణ చరిత్రలో ఒక కీలక రోజు అని ప్రజలు ఫ్యూడల్ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా, ప్రజాస్వామిక మార్పు కోసం సుదీర్ఘ కాలం పోరాటం సాగించారాని అన్నారు. ఆ పోరాట ఫలితంగానే నిజాం పాలన అంతమొందించి హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనమైంది అని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత కూడా మన ఆకాంక్షలు నెరవేరకపోవడంతో మళ్ళీ తొలి ,మలిదశ ఉద్యమం సాగి చివరికి తెలంగాణ రాష్ట్రం సాధించగలిగాం అని అన్నారు. ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం ఈ ప్రాంత ప్రజల చారిత్రక ఆకాంక్ష అని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగా అనేక కార్యక్రమాల రూపంలో ప్రభుత్వాన్ని ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని కోరుతున్నామని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని ఉద్యమకారులకు త్వరగా న్యాయం చేస్తే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఉద్యమకారులతో కలిసి ప్రజలకు సీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరంనాయకులు భాస్కర్ యాదవ్, పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో ఏసీబీ వలలో తల్లాడ తహసీల్దారు, ఆర్ఐ, ధరణి ఆపరేటర్



ఖమ్మం(ఆకాంక్ష) : రైతు భూమి రిజిస్ట్రేషన్‌కి లంచం తీసుకుంటూ ముగ్గురు అధికారులు ఏసీబీ వలలో చిక్కారు. తల్లాడ మండల తహసీల్దారు వంకాయల సురేష్, ఆర్ఐ మాలోతు భాస్కర్, ధరణి ఆపరేటర్ రాథోడ్‌లను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే%% ఒక రైతు తనకు సంబంధించిన 10 కుంటల భూమి రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాన్ని ఆశ్రయించాడు. అయితే అధికారులు రిజిస్ట్రేషన్ పనులు పూర్తిచేయడానికి రూ. 10,000 లంచం ఇవ్వాలని కోరినట్లు సమాచారం. దీనిపై రైతు ఏసీబీని ఆశ్రయించగా, ఏసీబీ అధికారులు ఉచ్చు వేసి మంగళవారం పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో తల్లాడ తహసీల్దారు, ఆర్ఐ, ధరణి ఆపరేటర్ లంచం స్వీకరిస్తూ పట్టుబడ్డారు. నిందితులను అదుపులోకి తీసుకొని మరిన్ని వివరాల కోసం విచారణ జరుపుతున్నారు. లంచం పట్ల ఎవరికైనా ఇలాంటి సమస్యలు ఎదురైతే వెంటనే ఏసీబీకి సమాచారం ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పెద్దపల్లి జిల్లా కనగర్తి విద్యార్థుల కీర్తి: మూడు గోల్డ్ మెడల్స్



ఓదెల(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభతో బాక్సింగ్ రింగ్‌ను కదలించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో బుధవారం నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి బాక్సింగ్ పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థులు 3 గోల్డ్ మెడల్స్ సాధించి రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు. 42 కేజీల విభాగంలో దామ రిషి చరణీ, 60 కేజీల విభాగంలో దొడ్డి కీర్తన, 64 కేజీల విభాగంలో వేల్పుల అక్షిత అద్భుతమైన పంచులతో ప్రత్యర్థులను చిత్తుచేసి బంగారు పతకాలను కైవసం చేసుకున్నారు. రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థులు, కరీంనగర్ బాక్సింగ్ అకాడమీ క్రీడాకారులను సైతం ధాటిగా ఎదుర్కొన్న వీరి ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. విజేతలైన విద్యార్థులను కోచ్ పీడీ విష్ణు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవో రమేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా అభినందించారు. గ్రామంలోని పలువురు తల్లిదండ్రులు, స్థానికులు కూడా ఈ విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్రస్థాయిలోనూ విద్యార్థులు పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

# రామగుండం రైల్వే స్టేషన్ సందర్శించిన ఎంపీ వంశీకృష్ణ



గోదావరిఖని (ఆకాంక్ష) : పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ రామగుండం రైల్వే స్టేషన్ ను సందర్శించారు. అమృత్ భారత్ స్కీం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంశీకృష్ణకు ఘన స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ రామగుండం ప్రజల దీర్ఘకాల కోరిక అయిన కుందన పెల్లి రైల్వే గేట్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంపై కేంద్రాన్ని ఒత్తిడి చేయడం జరిగిందని తెలిపారు. సుమారు 120 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిందని పేర్కొన్నారు. రెండు నెలల్లో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే రామగుండం కార్మిక క్షేత్రంలో నిర్మాణంలో జాప్యం జరుగుతున్న ఈఎస్ఐ ఆసుపత్రి అంశంపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో ఎంపీ వంశీకృష్ణ చర్చించారు. ఆసుపత్రి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ కు ఆదేశించినట్టు తెలిపారు. ఎంపీ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైల్వే అధికారులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన సైబర్ క్రైమ్ పోలీసులు






గోదావరిఖని (ఆకాంక్ష) : సైబర్ నేరాలకు మానవ తప్పిదమే ప్రధాన కారణమని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామగుండం సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి సూచించారు. ఎన్టీపీసీ పరిధిలోని టిటిఎస్ మిల్లీనియం హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో ఆయన విద్యార్థులు, ప్రజలకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, “ఆశ, భయమనే బలహీనతలను సైబర్ నేరగాళ్లు ఉపయోగించుకుంటున్నారు. ఉచితం, తక్కువ సమయంలో ఎక్కువ లాభం అంటే మోసం అని గ్రహించాలి. డబ్బులు పోయాక బాధపడటం కంటే ముందే జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో విస్తృతంగా జరుగుతున్న ఐపీఎల్ ఆన్‌లైన్ బెట్టింగ్, డిజిటల్ అరెస్టులు, లోన్ యాప్స్, జంప్డ్ డిపాజిట్ స్కీములు, సైబర్ బుల్లింగ్ వంటి మోసాల పద్ధతులను వివరించారు. పీఎం కిసాన్ యోజన పేరుతో వాట్సాప్ ద్వారా పంపుతున్న ఏపీకే ఫైళ్లను ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ అవుతుందని, అలా అయితే ఖాతాలోని డబ్బులు మాయమయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. బ్యాంకులు ఎప్పుడూ ఓటీపీ అడగవు. అధికారుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, లింక్స్ నమ్మరాదు. ప్రభుత్వ పథకాల పేరుతో ఎవరు అయినా ఓటీపీ కోరితే ఇవ్వొద్దు” అని స్పష్టం చేశారు.

అపరిచితుల నుండి వచ్చే బ్లూ కలర్ లింక్స్‌పై క్లిక్ చేయకూడదని, అలా చేస్తే మోసపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ప్రజలు, ముఖ్యంగా యువత, కుటుంబ సభ్యులకు ఈ విషయాలను తెలియజేయాలి. ఒకవేళ ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేసి లేదా %చీజ్రా% పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేస్తే తక్షణ స్పందన లభిస్తుంది. తద్వారా పోయిన డబ్బులు రికవరీ అయ్యే అవకాశం ఉంటుంది” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలిపాక సుజాత, అంగన్వాడీ టీచర్లు, సైబర్ క్రైమ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపెల్లి జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడిగా శనిగరపు రమేష్

## – రాబోయే రోజుల్లో అధికారంలోకి రావడమే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తా...



ఓదెల(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్క పల్లి గ్రామానికి చెందిన శనిగరపు రమేష్ ఇంటి పేరునే బీజేపీ గా పిలిచే వ్యక్తి బీజేపీ రమేష్ అంచెలంచెలుగా ఎదుగుతూ నమ్ముకున్న సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళుతూ మండల దళిత మోర్చా అధ్యక్షునిగా మండల యువమోర్చా అధ్యక్షునిగా కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో దళిత మోర్చా కార్యవర్గ సభ్యులు గా కరీంనగర్ జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి గా ఓదెల మండల పార్టీ అధ్యక్షులుగా మూడు పర్యాయాలు పదవులు చేపట్టి పార్టీని గ్రామగ్రామానికి విస్తరించిన శనిగరపు రమేష్ ని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకం చేయడం జరిగింది .కష్టపడి పనిచేస్తే పదవులు వస్తాయని తన నియామకంతో మరోమారు రుజువైంది. నా నియామకానికి సహకరించిన పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణారెడ్డి కి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి కి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు. బీజేపీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా నన్ను నియమించినందుకు పార్టీని జిల్లా వ్యాప్తంగా విస్తరించుటకు శక్తి వంచన లేకుండా నావంతు ప్రయత్నం కృషి చేస్తానని తెలియజేశాడు.

# కేంద్ర రాష్ట్ర పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను చంద్రమ్మ పోరాట స్ఫూర్తితో ప్రతిఘటిద్దాం

## – శ్రీకాకుళ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ పైలా చంద్రమ్మ 5వ వర్ధంతి సభనువిజయవంతం చేద్దాం

## – బొడ్డపాడు అమరవీరుల స్మారక భవనం వద్ద కరపత్రావిష్కరణ



పలాస, (ఆకాంక్ష న్యూస్): శ్రీకాకుళ సాయుధ పోరాట యోధురాలు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ పైలా చంద్రమ్మ 5వ వర్ధంతి సందర్భంగా కాశీబుగ్గ పీకేఆర్ కళ్యాణ మండపంలో సెప్టెంబరు 25వ తేదీన ఉదయం 10గంటలకు జరగనున్న స్మారక సభను విజయవంతం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్, సహాయ కార్యదర్శి వంకల మాధవరావు ప్రజలకు పిలుపునిచ్చారు . కామ్రేడ్ పైలా చంద్రమ్మ 2020 సెప్టెంబరు 23న అనారోగ్యంతో కరోనాకు గురై అమరత్వం చెందారని వారు తెలిపారు. బాలల సంఘము నుండి మొదలుకొని ఆరు దశాబ్దాల పైబడిన కాలం విరామం లేకుండా పోరాడిన యోధురాలు చంద్రమ్మని తెలిపారు. 13 సంవత్సరాల జైలు జీవితాన్ని చంద్రమ్మ అనుభవించారనీ విప్లవమే ఆశగా శ్వాసగా జీవించారని అన్నారు. కామ్రేడ్ చంద్రమ్మ చివరి వరకూ ప్రజల కోసం పని చేశారని తెలిపారు. శ్రీకాకుళంలో ఉద్యమాలు స్తబ్దతకు గురైన తర్వాత పోరాటాలు గోదావరిలోయకి విస్తరించాయనీ దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో భారత విప్లవోద్యమం కొనసాగుతుందని ప్రకాష్, మాధవ్ వివరించారు. విప్లవోద్యమంలో అమరులైన అమరులను స్మరించుకోవడం అంటే వారి ఆశయ సాధనకు రంకితమవ్వడమేనని అన్నారు. మోదీ హయాంలో లక్షలాది మంది రైతులు అప్పులతో ఆత్మహత్యలను చేసుకుంటున్నారు. కార్మికుల హక్కులను కాల రాస్తున్నారు. ఈ దేశాన్ని ఫాసిస్టు పాలకులు రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారు. హిందూ రాష్ట్రంగా మార్చాలని చూస్తున్నారు. సోమనాథన్ కమిషన్ సిఫారసులను మోడీ ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. 130వ రాజ్యాంగ సవరణను తీసుకువచ్చి నేరాస్తులను శిక్షించే చట్టంలాగ పైన కనబడినా దాని అసలు లక్ష్యం రాష్ట్ర హక్కులను కాదని కేంద్రం బలంగా తయారవ్వడానికి రాష్ట్రాల హక్కులను హరించడానికి పూనుకుంటున్నారని విమర్శించారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రజా వ్యతిరేక విధానాలు కొనసాగుతున్నాయనీ ఈ విధానాలకు వ్యతిరేకంగా చంద్రమ్మ లాంటి అమరుల పోరాట స్ఫూర్తితో ప్రతిఘటనా పోరాటాలు సాగాలన్నారు. అందుకు చంద్రమ్మ స్మారక సభ ఎంతగానో దోహదపడుతుందని, ఈ సభను జయప్రదం చేయవలసిందిగా ప్రజలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. వినోద్, పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, ఏఐకెయంఎస్ జిల్లా నాయకులు గౌరకల బాలకృష్ణ, ఐఎఫ్టీయు జిల్లా నాయకులు జుత్తు వీరాస్వామి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి మామిడి భీమారావు , అరుణోదయ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారావు , సోమేశ్వరరావు , పలు ప్రజా సంఘాల నాయకులు వంకల పాపయ్య, రాపాక మాధవరావు, బర్ల గోపి, పోతనపల్లి మల్లేశ్వరరావు, జె. అప్పయ్య, పాల్గొని మాట్లాడారు.

# రోడ్లు అభివృద్ధి చేయనందుకు మేము కట్టే ఇంటి పన్నులను వాపస్ ఇవ్వండి

## – అధికారుల నిర్లక్ష్యంపై కుటుంబ సభ్యులతో కలిసి రోడ్డుపై నిరసన వ్యక్తం చేసిన వైనం...



కరీంనగర్(ఆకాంక్ష) : మావద్ద ప్రభుత్వం అన్ని రకాలుగా పన్నులను వసూలు చేస్తుంది. ప్రతినెల మున్సిపల్ ఇతర పనులను యధావిధిగా చెల్లిస్తున్నాము. కానీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రోడ్లు బాగు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని దీంతో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తూ కరీంనగర్ జిల్లాలో కుటుంబ సభ్యులతో కలిసి ఓ వ్యక్తి రోడ్డుపై బైఠాయించడం కట్టిన ఇంటి పనులను వాపస్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జిల్లావ్యాప్తంగా సంచలనంగా మారింది. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని అధికారుల నిర్లక్ష్యంపై అల్కాపురి వాసులు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఇంటి పన్నులు వసూలు చేయడంలో చూపుతున్న శ్రద్ధను రోడ్ల అభివృద్ధి విషయంలో మాత్రం ఎందుకు చూపించడం లేదని వారు ప్రశ్నించారు. అల్కాపురికి చెందిన దుంపేటి రాము కుటుంబ సభ్యులు, స్థానికులతో కలిసి బుధవారం ఉదయం తొమ్మిదో డివిజన్‌లోని ప్రధాన రహదారిపై బైఠాయించారు. వర్షాలతో రోడ్డంతా గుంతలతో నిండిపోవడంతో ఆ గుంతల్లోనే వరి నాట్లు వేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. నిరసన సందర్భంగా దుంపేటి రాము మాట్లాడుతూ %–% “ఇంటి పన్ను వసూళ్లలో మున్సిపల్ అధికారులు ఇంత శ్రద్ధ చూపుతున్నారు. కానీ మేము రోజూ నడిచే రోడ్ల అభివృద్ధి విషయంలో మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇది ఏ విధమైన పాలన?” అని ప్రశ్నించారు. రోడ్డును అభివృద్ధి చేయాలని అనేక సార్లు మున్సిపల్ అధికారులకు, కార్పొరేటర్లకు విజ్ఞప్తులు చేసినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో రోడ్డు పరిస్థితి మరింత దారుణంగా మారిపోతుందని, వాహనాలు నడపడం దూరమని, పాదచారులు సైతం ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. మాకు రోడ్డు సదుపాయం ఇవ్వకపోతే, ఇంతవరకు మేము చెల్లించిన హౌస్ టాక్స్ మొత్తాన్ని మాకు తిరిగి ఇవ్వాలి. పన్నులు వసూలు చేసే హక్కు మీకు ఉందంటే, రోడ్లు వేయడం కూడా మీ బాధ్యతే” అని స్థానికులు ధ్వజమెత్తారు. ఈ వినూత్న నిరసనతో అక్కడి వాతావరణం కాసేపు కిక్కిరిసింది. గుంతల్లో వరి నాట్లు వేసి, రోడ్డు సమస్యలపై నినాదాలు చేస్తూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికులు చివరిగా %–% “రోడ్డును వెంటనే అభివృద్ధి చేసి మాకు న్యాయం చేయాలి. లేదంటే మేము మా పన్నుల చెల్లింపులు నిలిపివేస్తాం” అని హెచ్చరించారు. కరీంనగర్ నగరంలోని అల్కాపురి వాసుల నిరసన ప్రస్తుతం నగర రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# 25వ డివిజన్ కార్పొరేటర్ భర్త ఒక 420 బ్లాక్‌మెయిలర్

## – రానున్న రోజుల్లో దీనికి సరైన సమాధానం చెబుతాము

## – మీడియా సమావేశంలో రామగుండం మున్సిపల్ కాంట్రాక్టర్లు





గోదావరిఖని(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా గోదావరిఖని రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ భర్త తప్పుడు ఆరోపణలు చేస్తూ, కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని గోదావరిఖని మున్సిపల్ కాంట్రాక్టర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కాంట్రాక్టర్లు మాట్లాడుతూ %–% “మేము ఎటువంటి రింగులకు పాల్పడలేదు. నిబంధనల ప్రకారమే టెండర్‌కు దరఖాస్తు చేసుకొని వచ్చిన పనులను నిర్వహిస్తున్నాము. 25వ డివిజన్ కార్పొరేటర్ భర్త ఒక 420 బ్లాక్‌మెయిలర్. ఆయన ఇబ్బందులు పెట్టడం వలన గతంలో మా బిల్లులు కూడా ఆగిపోయాయి. 13 శాతం కమిషన్ వసూలు చేస్తున్నారన్న ఆరోపణ పూర్తిగా అబద్ధం. రానున్న రోజుల్లో దీనికి సరైన సమాధానం చెబుతాము” అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు అధికారులను నిబంధనలు పాటిస్తూ టెండర్లను అనుసరించి తమ పనులను కొనసాగిస్తున్నామని, తప్పుడు ప్రచారానికి గురవ్వడం తమకు బాధ కలిగిస్తోందని పేర్కొన్నారు. నగరాభివృద్ధి పనులను అడ్డుకోవడం సమంజసం కాదని కాంట్రాక్టర్లు స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో కుర్మా శ్రీనివాస్, కృపాకర్ రావు, విశ్వతేజ, రజనీకాంత్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల భవిష్యత్తుకు వసుదైక కుటుంబం భరోసా

శ్రీకాకుళం,(ఆకాంక్ష న్యూస్): పేద అనాథ మెరిట్ ఆడపిల్లల భవిష్యత్తుకు వసుదైక కుటుంబం ఫౌండేషన్ భరోసాగా నిలుస్తోం దని జిల్లా విద్యాశాఖాధికారి ఎ. రవిబాబు ప్రశంసించారు. ఆర్ట్స్ కాలేజీ రోడ్డులోని స్కౌట్స్ అండ్ గైడ్స్ సెమినార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 55 మంది విద్యార్థినులకు స్కాలర్‌షిప్‌లు, సైకిళ్లు ఉచితంగా పంపిణీ చేశారు. 2022 నుంచి ఉత్తరాంధ్ర జిల్లాల్లో మొత్తం 500 సైకిళ్లు, వాటిలో శ్రీకాకుళం జిల్లాలోనే 150 సైకిళ్లు అందజేశామని వసుదైక కుటుంబం జిల్లా సమన్వయకర్త పూజారి హరిప్రసన్న తెలిపారు. కెనరా బ్యాంక్ సౌజన్యంతో ఈసారి 25 సైకిళ్లు, క్రేజీబీ సంస్థ సౌజన్యంతో 32 మందికి నెలకు వెయ్యి రూపాయల స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నామని వెల్లడించారు.

# సినిమా న్యూస్




## ప్రియాంక చోప్రా, కియారాలను పక్కన బెట్టి రష్మిక?



బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ కు వార్ 2 రూపంలో మరో ఎదురు దెబ్బ తగిలిన సంగతి తెలిసిందే. భారీ అంచనాల మధ్య ఇటీవల రిలీజ్ అయిన సినిమా వాటిని అందుకోవడంలో తడబడింది. ఈ సినిమాతో హృతిక్ టాలీవుడ్ మార్కెట్ బిల్డ్ చేసుకోవాలని చూసాడు. కానీ స్ట్రాటజీ వర్కౌట్ అవ్వలేదు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటించినా కలిసి రాలేదు. అంతకు ముందు రిలీజ్ అయిన ఫైటర్ కూడా ఆశించిన స్థాయిలో రాణించలేదు. దీంతో హృతిక్ తదుపరి ప్రాజెక్ట్ క్రిష్ -4పైనే హృతిక్ ఆశలన్నీ. క్రిష్ ఫ్రాంచైజీ నుంచి రిలీజ్ అవుతోన్న ఫోర్త్ ఇన్ స్టాల్ మెంట్ ఇది. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. క్రిష్ ఫ్రాంచైజీలోనే భారీ కాన్వాస్ పై ఈ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నారు. నటీనటుల నుంచి బడ్జెట్ వరకూ ఎక్కడా రాజీ పడకుండా రెడీ అవుతున్నారు. ఈ సినిమాపై హృతిక్ ప్రత్యేక ఫోకస్ తో పని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తానే కెప్టెన్ కుర్చీ కూడా ఎక్కుతున్నాడు. -క్రిష్ 4 తో డైరెక్టర్ గానూ లాంచ్ అవ్వడం విశేషం. నటుడిగా తన అనుభవం....మేకింగ్ పట్ల అవగాహనతో ఎలాంటి సందేహం లేకుండా కెప్టెన్ బాధ్యతలు చేపడుతున్నారు. ఈ ప్రాజెక్ట్ కి సంబంధించి అన్నీ తానై పని చేస్తున్నాడు. ఆ పనులు కూడా ముగింపు దశకు చేరుకున్నాయి. వచ్చే ఏడాది చిత్రాన్ని పట్టాలెక్కించాల ని ప్లాన్ చేస్తున్నారు. మరి ఇందులో హీరోయిన్ ఎవరు? అంటే మళ్లీ ప్రియాంక చోప్రాను తీసుకునే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. అటుపై కియారా అద్వానీ పేరు కూడా తెరపైకి వచ్చింది. వీళ్లెవ్వరు ఇంకా ఫైనల్ కాలేదు. ఈ నేపథ్యంలో నేషనల్ క్రష్ రష్మిక మందన్నా తో కూడా హృతిక్ డిస్కస్ చేస్తున్నట్లు బాలీవుడ్ మీడియాలో ప్రచారం మొదలైంది. రష్మికు పాన్ ఇండియాలో ఉన్న ఇమేజ్ ను ఎన్ క్యాష్ చేసుకునే దిశగా హృతిక్ ఈ విధంగా లోచన చేస్తున్నాడా? అన్న సందేహం రాకమానదు. ఎన్టీఆర్ తో సాధ్యం కాకపోవడంతో రష్మికను రంగంలోకి దించుతున్నారా? అన్న సందేహం వ్యక్తమవుతోంది. మరి రష్మిక ఎంట్రీ వెనుక వాస్తవం ఎంతో తెలియాలి. యానిమల్- , -ఛావా లాంటి విజయాలతో రష్మికబాలీవుడ్ లో క్వీన్ గా మారిపోయిన సంగతి తెలిసిందే. పెద్ద స్టార్లే ఆమెతో కలిసి నటించడానికి రెడీగా ఉన్నారు. ఇప్పటికే సికిందర్ లో సల్మాన్ ఖాన్ తో రొమాన్స్ చేసింది. ఆ సినిమా సక్సెస్ అయితే లెవల్ మరోలా ఉండేది. కానీ ఫలితం నిరాశ పరిచింది. అయినా ఆ ప్రభావం ఎక్కడా పడలేదు. తనకు రావాల్సిన అవకాశాలు వస్తూనే ఉన్నాయి. క్రిష్ 4 కూడా కన్ఫమ్ అయితే తిరుగుండదు. మరేం జరుగుతుందన్నది చూడాలి.

## అందం విషయంలో ముద్దుగుమ్మ వాటికి దూరం..!



ఫిల్మ్ స్టార్స్ వెండి తెరపై అందంగా కనిపించడం అత్యంత అవసరం. అందుకోసం వారు చాలా కష్టపడుతూ ఉంటారు. ముఖ్యంగా హీరోలు తమ ఫిజిక్ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటే, హీరోయిన్స్ తమ ఫిజిక్‌తో పాటు, తమ ఫేస్ గ్లో, బ్యూటీ పై శ్రద్ధ పెట్టాల్సి ఉంటుంది. హీరోయిన్స్ అందంగా కనిపించినన్ని రోజులు వరుస ఆఫర్లు వస్తాయి, ఎప్పుడైతే వారిలో అందం తగ్గుతుందో అప్పటి నుంచి వారిని జనాలు పక్కన పెట్టడం మనం చూస్తూ ఉంటాం. అందుకే ఈ మధ్య కాలంలో హీరోయిన్స్ ఆరు పదుల వయసు వచ్చినా అందంగా కనిపించే విధంగా వివిధ రకాల సర్జరీలు, కాస్మోటిక్‌లు, ఇతర రకాల చికిత్సలు ఉపయోగిస్తున్నారు. అయితే కొందరు మాత్రం ఇప్పటికీ వాటి అవసరం లేకుండానే అందంగా కనిపిస్తున్నారు. భవిష్యత్తులూనే వారు వాటిని వినియోగించం అంటున్నారు. నటిగా 20 ఏళ్ల క్రితమే కెరీర్‌ను ఆరంభించిన సీనియర్ నటి దివ్య ఖోస్లా. ఈమె నటిగానే కాకుండా ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు, గౌరవం దక్కే విధంగా దర్శకత్వం చేసింది, నిర్మాతగా మారి ఎన్నో సినిమాలను అందించింది. అంతే కాకుండా తన అభిరుచికి తగ్గట్లుగా మ్యూజిక్ వీడియోలను సైతం అందించింది. హిందీ ప్రేక్షకులు రాబోయే పాతిక ఏళ్ల పాటు ఆమెను గుర్తుంచుకునే విధంగా సినిమాలు, మ్యూజిక్ వీడియోలు చేసింది. అందుకే ఇప్పటికే దివ్య ఖోస్లా అంటే ప్రత్యేకమైన అభిమానంను ప్రేక్షకులు చూపిస్తూ ఉంటారు. 43 ఏళ్ల వయసులోనూ పాతికేళ్ల పడుచు అమ్మాయి మాదిరిగా చాలా అందంగా కనిపించే దివ్య ఖోస్లా మరోసారి వార్తల్లో నిలిచింది. ఈసారి ఇండస్ట్రీలో అందం కోసం కొందరు ప్రాకులాడుతున్న తీరుపై సున్నితంగా చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. చాలా మంది ఇండస్ట్రీలో అందం కోసం రకరకాల మాధ్యమాలను వినియోగిస్తూ ఉంటారు. ఏవి కూడా మంచిది కాదు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో వృద్ధాప్యంలోకి అడుగు పెట్టాల్సిందే అని దివ్య ఖోస్లా అన్నారు. కైలీ జెన్నర్‌ను చూసిన వారు ఎంతో మంది ఉంటారు. ఆమె చాలా చిన్న వయసు అయినా కూడా వయసుకు మించి చాలా మెచ్యూర్డ్‌గా వ్యవహరించడం మనం చూశాం. ఇప్పుడు మనం ఎంతగా అందంగా కనిపించాలని భావించినా సమయం వచ్చినప్పుడు వృద్ధాప్యంలోకి వెళ్లాల్సిందే. ఆ విషయాన్ని గుర్తించకుండా తాము ఎప్పుడూ వయసు తగ్గి కనిపిస్తాం, ఎప్పుడూ పాతికేళ్ల వయసులోనే ఉంటాం అంటే ఎలా ఉంటుంది అంటూ ఆమె ప్రశ్నించింది. చిన్నప్పటి నుంచి తాను కనీసం బ్లీచ్ ను కూడా వినియోగించింది లేదు. తన తల్లి అన్నింటికి వ్యతిరేకంగా ఉండేదని దివ్య అన్నారు.

## త్వరలోనే ఓటీటీలోకి జూనియర్



కొన్ని సినిమాలకు థియేటర్ రిలీజ్ కంటే ఓటీటీ రిలీజ్ కోసమే ఆడియన్స్ ఎక్కువగా ఎదురుచూస్తుంటారు. ఆడియన్స్ దృష్టిలో థియేటర్లలో మాత్రమే చూసే సినిమాలు కొన్ని, ఓటీటీ లో చూసే సినిమాలు కొన్ని అని సపరేట్ కేటగిరీలుంటాయి. ఆడియన్స్ అలా వెయిట్ చేస్తున్న సినిమాల్లో జూనియర్ కూడా ఒకటి. ఈ మూవీతోనే ప్రముఖ పారిశ్రామిక వేత్త గాలి జనార్ధన్ రెడ్డి కొడుకు గాలి కిరీటి రెడ్డి ఇండస్ట్రీలోకి వచ్చి హీరోగా పరిచయమయ్యాడు. టాలీవుడ్ డ్యాన్సింగ్ సెన్సేషన్ శ్రీలీల హీరోయిన్ గా నటించిన ఈ రొమాంటిక్ యాక్షన్ డ్రామాలో జెనీలియా కీలక పాత్రలో నటించారు. రిలీజ్ కు ముందు మంచి బజ్ తో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ ను తెచ్చుకున్నప్పటికీ సూపర్‌హిట్ కాలేకపోయింది. దీంతో సినిమా ఎక్కువ రోజులు ఆడలేకపోయింది. ఈ నేపథ్యంలోనే జూనియర్ ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా అని చూస్తున్నారు ఆడియన్స్. ప్రేక్షకుల ఎదురుచూపులకు తెర దించుతూ జూనియర్ ఓటీటీ రిలీజ్ అప్డేట్ వచ్చేసింది. జ్ఞాపకాలు, ప్రేమ, నమ్మలేని నిజం.. త్వరలోనే అందరికీ తెలుస్తాయి. జూనియర్.. త్వరలోనే ఆహా లోకి వస్తుంది అని ఆహా ఓటీటీ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేసింది. అయితే జూనియర్ మూవీని సెప్టెంబర్ 19 నుంచి ఓటీటీలో స్ట్రీమింగ్ కు తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే జూనియర్ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్ ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో వద్ద కూడా ఉన్నాయని, ఇతర భాషల్లో ఈ సినిమా స్ట్రీమింగ్ రైట్స్ ను ప్రైమ్ వీడియో సొంతం చేసుకుందని అంటున్నారు. కానీ ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. తెలుగు, కన్నడ భాషల్లో రూపొందిన ఈ సినిమాను హిందీ, తమిళ, మలయాళ భాషల్లోనూ డబ్బింగ్ వెర్షన్స్ తో స్ట్రీమింగ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నట్టు అంటున్నారు కానీ దానిపై ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేదు.



## ప్రపంచ సినీ ఇండస్ట్రీలో ఇదో రికార్డ్..

### - ఆ నటికి రూ.530 కోట్లు రెమ్యూనరేషన్.. ఎక్కడ.. ఎవరికంటే?



మామూలుగా హీరోలకు రెమ్యూనరేషన్ గా రూ.5, రూ.10కోట్ల నుంచి మొదలు రూ.200 కోట్ల వరకు ఉంటుంది. అయితే మన ఇండియన్ సినీ సెలబ్రిటీలలో ప్రత్యేకించి హీరోయిన్లకు రూ. 12 లేదా రూ.15 కోట్లకు మించి రెమ్యూనరేషన్ ఇవ్వరు. అయితే హాలీవుడ్ లో మాత్రం ప్రియాంక చోప్రా లాంటి హీరోయిన్స్ రూ.45 నుండి రూ.50 కోట్ల వరకు రెమ్యూనరేషన్ తీసుకుంటున్నారు.. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే నటికి మాత్రం ఏకంగా రూ.530 కోట్ల రెమ్యూనరేషన్ ఇవ్వబోతున్నారట.. 530 కోట్ల రెమ్యూనరేషన్ అంటే అంతా తూచ్.. అంతా రుమరే అని కొంతమంది ఈ వార్తలను కొట్టి పారేస్తూ ఉంటారు. కానీ బాలీవుడ్ మీడియాలో మాత్రం ఈ వార్త తెగ వైరల్ అవుతోంది. ఒక నటికి 530 కోట్ల ఆఫర్ ఇచ్చారని అంతర్జాతీయ మీడియా తెలుపుతోంది. మరి ఆ నటి ఎవరు..? రూ.530 కోట్ల రెమ్యూనరేషన్ ఇవ్వడానికి ఆమెలో ఉన్న స్పెషాలిటీ ఏంటి ? అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. బాలీవుడ్ ఇండస్ట్రీలోని ఓ నిర్మాత రూ.530 కోట్ల రెమ్యూనరేషన్ ని ఆఫర్ చేసింది ఎవరికో కాదు హాలీవుడ్ నటి సీడ్నీ స్వీనికి.. ఇక విషయం ఏమిటంటే.. బాలీవుడ్ ఇండస్ట్రీలో భారీ బడ్జెట్ తో ఓ సినిమా తెరకెక్కబోతుందట. అయితే ఆ సినిమా కోసం హీరోయిన్ గా హాలీవుడ్ స్టార్ హీరోయిన్ అయినటువంటి సిడ్నీ స్వినినీతీసుకోబోతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక సిడ్ని స్వీని ఈ సినిమాలో నటించడం కోసం భారీ రెమ్యూనరేషన్ ని ఆఫర్ చేశారట. ఏకంగా 45 మిలియన్ పౌండ్లు అంటే 530 కోట్ల ఒప్పందం కుదుర్చుకున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ఒప్పందంలో 35 మిలియన్ పౌండ్లు అంటే 415 కోట్ల రెమ్యూనరేషన్ తో పాటు 10 మిలియన్ పౌండ్లు అంటే 115 కోట్ల స్పాన్సర్షిప్ ఒప్పందాలు ఉన్నట్టు తెలుస్తోంది.. అయితే అంత భారీ ఎత్తున రెమ్యూనరేషన్ ఇచ్చి హాలీవుడ్ నటి సిడ్నీ స్వీనిని తీసుకోవడానికి కారణం ఏంటంటే.. సిడ్నీ స్వీని ఆ సినిమాలో నటిస్తే ఆమె పాపులారిటీ కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో సినిమాకి మంచి హైప్ ఉంటుంది అనే ఉద్దేశంతోనే నిర్మాతలు ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.. ఇక బాలీవుడ్ నిర్మాత తీయబోయే ఆ స్టోరీలో సిడ్నీ స్వీని ఒక యువ అమెరికన్ నటి పాత్రలో నటిస్తుందని తెలుస్తోంది. అలాగే సిడ్నీ స్వీని ఓ భారతీయ సెలబ్రిటీతో ఈ సినిమాలో ప్రేమలో పడటాన్ని చూపిస్తారట.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com